నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

20 నఆర్మూర్ కు రాహుల్ రాక

- బస్సుయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -ఆర్మూర్ /ధర్పల్లి

ఈనెల 20 నాడు రాహుల్ గాంధీ ఆర్మూర్ పట్టణానికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ కోసం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం బుధవారం సిటీ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.

ధర్పల్లి :: ఈనెల 20న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొంటున్న బస్సు యాత్ర నిజామాబాద్ జిల్లాలో జరుగనుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చెయ్యాలని మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. యాత్రలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారని తెలిపారు.

టాయిలెట్ నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ-జుక్రాన్‌పల్లి

మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో ఎన్నికల నిమిత్తం చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణాన్ని ఎంపీడీవో బ్రహ్మానందం మంగళవారం పరిశీలించారు. పుప్పాలపల్లి గ్రామ పంచాయతీలో పోలింగ్ బూత్ ఉండడంతో ఓటర్ల సౌకర్య నిమిత్తం నూతనంగా టాయిలెట్లు నిర్మిస్తుండగా పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ సెక్రెటరీ తదితరులు ఉన్నారు


టాయిలెట్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

19 లక్షల నగదు పట్టివేత

- పూలాంగ్ చౌరస్తాలో టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీలు
- ధ్రువపత్రాలు లేని నగదు సీజ్
- పలుచోట్ల వాహనాల తనిఖీ

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఎడపల్లి/ఎల్లారెడ్డి

నిజామాబాద్ నగరంలో 19లక్షల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పూలాంగ్ చౌరస్తాలో టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తిపై అనుమానంతో పట్టుకోగా ఆయన వద్ద 19 లక్షలు లభ్యమయ్యాయి. ధ్రువపత్రాలు లేని కారణంగా నిజామాబాద్ పోలీసులు నగదును సీజ్ చేశారు. నిజామాబాద్ నగరంలో రోజురోజుకు నగదు పట్టివేత పెరుగుతుంది ఈ నేపథ్యంలో అసలు ఆ డబ్బులు ఎవరివి అనేవి ప్రశ్నార్థకంగా మిగులుతున్నాయి తప్ప పోలీసులు సైతం వాటికి సంబంధించిన వివరాలను వెల్లడించడం లేదు. కేవలం నగదును తీసుకువచ్చిన వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి అలాగే డబ్బులు తీసుకువస్తున్న వ్యక్తిని పట్టుకొని డబ్బులను సీజ్ చేస్తున్నారే తప్ప అసలు డబ్బులు ఎవరివి అనేది తెలపడం లేదు. నిజామాబాద్ ఏసీ కిరణ్ కుమార్ ఏసిపి టాస్క్ ఫోర్స్, ఏసిపి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పట్టణ సిఐ నరహరి, నాల్గవ పట్టణ ఎస్సై సంజీవ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిజామాబాద్‌కు చెందిన గోగు మణికంఠ అనే వ్యక్తి 19 లక్షల రూపాయలు ఎటువంటి ఆధారములు లేకుండా తీసుకు వెళుతున్నందున పట్టుకొని పత్రాలు చూపించమని అడగగా ఎటువంటి పత్రాలు లేనందున వాటిని సీజ్ చేసి ఐటీ శాఖ వారికి సమాచారం అందించారు.


కంఠేశ్వర్ : పట్టుకున్న నగదు

ఎడపల్లి: బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి నర్సాపూర్ ఫారం సమీపాన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ యశ్వంత్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలు తనిఖీలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ద్విచక్రవాహనాలను ఆటోలు, బస్సులను తనిఖీ చేశారు. లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు ఇతర మార్గాల్లో వెళ్లిపోయారు. సంబంధిత వాహనాల పత్రాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆర్టీసీ బస్సులను సైతం అధికారులు తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేని ఆటోలు, మోటార్ సైకిళ్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అత్యవసరమైన పరిస్థితుల్లో ఆ ఆటోల లో రోగులు ఉంటే ఇతర వాహనాలలో వారిని ఆసుపత్రికి తరలించారు. చాలామంది ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్ లేకపోవడంతో అధికారుల కళ్ళు కప్పి రూట్ మార్చారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రోజువారీగా వాహనాల తనిఖీ ఉంటుందని తెలిపారు. ఆయన వెంట బోధన్ ఆర్టీసీ డిపో అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, పోలీసులు, కండక్టర్లు, ఆర్టీఓ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండల స్టేషన్ పరిధిలో మంగళవారం పోలీసులు ఫ్లయింగ్ స్క్వాడ్ కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 3 వాహనాల నుండి 5,48, 200 రూపాయల ను సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్, తదితరులు పాల్గొన్నారు...


ఎడపల్లి : వాహన పత్రాలు తనిఖీ చేస్తున్న ఎంవీఐ యశ్వంత్


ఎల్లారెడ్డిలో..


పిట్లం : మాట్లాడుతున్న ఎస్పీ సింధుశర్మ

ఎన్నికలు సజావుగా నిర్వహించేలా కృషి చేయాలి

- నిఘా కట్టుదిట్టంగా కొనసాగించాలి
- సరిహద్దు చెకింగ్ అధికారులకు ఎస్పీ సింధు శర్మ ఆదేశం

నవతెలంగాణ-విలేకరులు

పిట్లం: అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలవడిన తరుణంలో ఎన్నికలలో ఎలాంటి గొడవలు, అలజడుల నివారణకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రవాణా సమయంలో డబ్బులు, మద్యం తరలింపు ప్రక్రియ కొనసాగుతున్నందున వాహనాలను ముమ్మరంగా తనిఖీ నిర్వహించాలన్నారు. 50 వేలకుపైగా డబ్బుల తరలింపులో వాటికి కావలసిన ఆధారాలను సేకరించాలన్నారు. లేనిపక్షంలో అట్టి డబ్బులను జప్తు చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికలవేళ పోలీసులు ఏ పార్టీలకు తొత్తులుగా వ్యవహరించకూడదని, అలా తేలి నట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్‌పి జగన్నాథ్ రెడ్డి, రూరల్ సీఐ మురళి , డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి స్థానిక ఎస్సై విజయ్ కొండ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీగా మంగళవారం సందర్శించారు. పోలీసు స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించి నేరాల వివరాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను అదుపులో ఉంచి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పోలీసులకు జనాలు సహకరించాలని వాహన దారులు డబ్బును తీసుకెళ్లేటపుడు వాటికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలోడిఎస్పీ జగన్నాథ్ రెడ్డి, సిఐ కృష్ణ, ఎస్ఐ కొనారెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్నూర్: కామారెడ్డి జిల్లా కేంద్రానికి తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా రాష్ట్ర సరిహద్దులోగల మండలంలోని సలాబత్పూర్ గ్రామ సమీపంలో గల చెక్‌పోస్టును కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ మంగళవారం సందర్శించారు రాష్ట్ర సరిహద్దులో చేపడుతున్న వాహనాల తనిఖీ కట్టుదిట్టంగా కొనసాగించాలని అక్కడి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు వివరాలను బిచ్కుంద సిఐ కృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఎస్పి వెంట బాన్సువాడ డిఎస్‌పి, బిచ్కుంద సీఐ, మద్నూర్ ఎస్సై కృష్ణారెడ్డి, రాష్ట్ర సరిహద్దు చెకింగ్ ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్, అంతర్రాష్ట్ర ఆర్టీవో చెక్‌పోస్ట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మద్నూర్ : చెక్‌పోస్ట్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

45.9 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

- 17 కిలోల వెండి స్వాధీనం
- మొత్తం విలువ సుమారు రూ.40లక్షల 50వేలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్ర శివారులోని బ్రహ్మంగారి గుట్ట వద్ద ఎన్నికల కోడ్ అమలు సందర్భంగా ఏర్పాటుచేసిన నిజామాబాదు - జగిత్యాల్ జిల్లాల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు మంగళవారం భారీ ఎత్తున బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి వైపు నుండి వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద పెద్ద ఎత్తున బంగారం, వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి. సదరు వ్యక్తులను విచారించగా పట్టుబడ్డ ఆభరణాలకు సంబంధించి సరైన పత్రాలు చూపించక పోవడంతో బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. సుమారు 45.9 తులాల బంగారం ఆభరణాలు, 17కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. బంగారం, వెండి ఆభరణాలను పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకొని తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు సమాచారం అందించి, జిల్లా ట్రెజరీ లో అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న 45.9 తులాల బంగారంలో 255 రకాల బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.28లక్షల 9వేల 569 ఉందన్నారు. 17కిలోల వెండిలో 526 రకాల వెండి ఆభరణాల విలువ సుమారు రూ.12లక్షల 57వేల 761 ఉన్నట్లు తెలిపారు. మొత్తం బంగారం, వెండి ఆభరణాల విలువ సుమారు రూ.40లక్షల 50వేల వరకు ఉన్నట్లు వివరించారు. పెద్ద మొత్తంలో సాధించేసుకున్న బంగారు, వెండి ఆభరణాలను కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్లో భీమ్ గల్ సిఐ వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు.


బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఆర్మూర్‌లో అస్తవ్యస్తంగా ట్రాఫిక్

- ప్రయివేటు వాహనాలకు అడ్డాగా బస్టాండ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు


రోడ్డుపైనే నిలిపిన ఆటోలు

నవతెలంగాణ- ఆర్మూర్

పట్టణంలోని పాత బస్టాండ్ కొత్త బస్టాండ్, మామిడిపల్లి చౌరస్తా ఆవరణలో ఆటోలు ఇతర వాహనాలు ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాండు ఆటోలకు ఇతర వాహనాలకు అడ్డాగా మారుతుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా కొత్త బస్టాండ్ ఆవరణలో బస్సులు లోనికి వెళ్లే మార్గంలో వాహనాలను నిలపడంతో విద్యార్థులకు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రతి బుధవారం వార సంతలో పాత బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. ఈ సమయంలో ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా రోడ్డు మధ్యలో ఆటోలను ఉంచి ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తున్నారు.. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. అప్పుడప్పుడు నామమాత్రపు చాలన్లు విధిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు .దీంతో ప్రైవేటు వాహనాల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. బస్సు లోపలికి వెళ్లే మార్గంలో కారు అడ్డంగా ఉండడంతో సుమారుగా గంటసేపు వాహనాలు రోడ్డుపోయిన నిలిచిపోయిన ఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై ఆటోలను నిలపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం...

ప్రైవేటు వాహన యజమానులకు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించినాము .ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

సురేష్ బాబు, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆర్మూర్.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య


నవతెలంగాణ - మాక్లూర్

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వేణు కిషన్ నగర్ తండాలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని వేణు కిసాన్ నగర్ తాండకు చెందిన మాలోవత్ సుందర్ సింగ్(36) కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. మృతుడు దుబాయ్ వెళ్లి అప్పుల పాలైనట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు

ఆర్టీసీ పండగల బహుమతులు

- నేటినుండి నెలాఖరువరకు ఆఫర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులకు నగదు బహుమతులను గెలుపొందే అద్భుత అవకాశాన్ని కల్పించినట్టు టియస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ కె.జాని రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే వారు తమ ప్రయాణం పూర్తి అయ్యాక, తమ టికెట్ వెనకాల ఆధార్ కార్డులో ఉన్న పూర్తి పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్సు స్టాండ్‌లో ఏర్పాటు చేసిన, గిఫ్ట్ డ్రాప్ బాక్స్‌లో వేయాలని పేర్కొన్నారు. డ్రాలో గెలుపొందిన 5 గురు మహిళలు, 5 గురు పురుషులకు ఒక్కొక్కరికి 9900 రూపాయలు చొప్పున బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 18 నుండి 30 వరకు టియస్ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ, అలాగే ముందస్తు టికెట్ రిజర్వేషన్ చేసుకున్న వారు ఈ లక్కీ డ్రాలో పాల్గొనటానికి అర్హులని పేర్కొన్నారు. సెప్టెంబర్ 20 నుండి సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణం చేసిన, ఈ నెల 15 నుండి 29 మధ్య తిరుగు ప్రయాణం టిక్కెట్లను బుక్ చేసుకున్న ప్రయాణికులకు తిరుగు ప్రయాణ టిక్కెట్‌పై 10 శాతం తగ్గింపును కల్పించామని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కొరకు వెబ్ సైట్ tsrtcoline.inలో రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణంతోపాటు ముందస్తు టికెట్ రిజర్వేషన్‌పై డబ్బులు ఆదాతో బహుమతులు గెలుపొందలని కోరారు.

19న ప్రతీ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలి

- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్రాములు విజ్ఞప్తి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 19న ప్రతి గ్రామంలో సంఘం కార్యాలయాల ముందు సంఘం జెండా ఆవిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట రాములు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1957 అక్టోబర్ 19న గార్ల మండలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడిందని తెలిపారు. ఆ తర్వాత తెలంగాణ కలుగీత కార్మిక సంఘం 2014లో మార్చుకున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో గీత వృత్తి రక్షణ, గీత కార్మికుల సంక్షేమం కోసం అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు ప్రకటించనున్న మేనిఫెస్టోలో చేర్చాల్సిన డిమాండ్స్‌ను ఆయా పార్టీలకు రాష్ట్ర సంఘం తరపున మా డిమాండ్స్ పత్రాన్ని పంపిస్తామని చెప్పారు. డిమాండ్స్ మేనిఫెస్టోలో ప్రకటిస్తేనే గీతన్నల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ కార్యక్రమానికి, 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 66వ వార్షికోత్సవ సభకు అధిక సంఖ్యలో గౌడ గీత కార్మికులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు కోయడి నరసింహులు గౌడ్, శ్రీరామ్ గౌడ్, బాబులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దివెంకట్రాములు

ఓటర్లకు సౌకర్యాలు కల్పించండి

అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-బాల్కొండ

019-బాల్కొండ అసెంబ్లీ నియోజిక వర్గ ఎన్నికల అధికారి చిత్ర మిశ్రా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ 019-బాల్కొండ ఏసీలోని కిసాన్ నగర్, బస్సాపూర్, ఇత్వర్ పేట్, నాగపూర్, జలాల్‌పూర్ గ్రామాల్లోగల పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఓటర్లకు పోలింగ్ బూత్‌లలో తగు సౌకర్యాలు కరెంట్, నీరు, టాయిలెట్స్ ఉండే విధంగా చుడాలని తహసీల్దార్, ఎంపిడిఓ లకు ఆదేశాలు జారీ చేశారు.



వే బిల్లులు లేని సరుకుల లారీ పట్టివేత

- విలేకరులు సందర్శించే వరకు సరుకు లారీపై చర్యలు కరువు
- ప్రశ్నిస్తే నిజామాబాద్‌కు తరలిస్తున్నట్లు ఏసిటిఓ వివరణ

నవతెలంగాణ-మద్నూర్

వాణిజ్య పన్నుల శాఖ సరుకు లారీలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు నుండి మహారాష్ట్రలోని నాందేడ్ కు వెళ్తున్న ఒక సరుకులారి వే బిల్లులు లేకుండా తరలి వెళ్తుండగా హైవే రోడ్డు తనిఖీ ఏసీటీవో అధికారి కరుణాకర్ పట్టుకున్నారు. 24 గంటల వరకు ఆ సరుకులారి పట్ల ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విలేకరులకు సమాచారం అందింది. మండలంలోని హెచ్ కేలూర్ పరిధిలోని ఒక పత్తి మిల్లులో సరుకు లారీని నిలబెట్టి బేర సారాలు జరుపుతున్న సమాచారం విలేకరుల దృష్టికి రావడంతో అక్కడికి వెళ్లి లారీని పట్టుకున్న ఏసిటిఓ కరుణాకర్‌ను ప్రశ్నించారు. లారీని పట్టుకున్నామని హమాలీలు దొరకక సరుకు పరిశీలించలేక పోయామని అన్నారు. 24 గంటలైనా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై కారణమేమిటని ఏసిటీఓను విలేకరులు ప్రశ్నించగా హమాలీలు దొరకడం లేదని, ఈ లారీని నిజామాబాద్ జిల్లా దికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. విలేకరులు సందర్శిస్తేగాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. తనిఖీ అధికారులు బేరసారాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. వే బిల్లులు లేకుండా హైదరాబాద్ వైపు నుండి మహారాష్ట్ర వైపు వెళ్లే లారీని పట్టుకుని 24 గంటల వరకు ఒక పత్తి మిల్లులో దాచి పెట్టి విలేకరుల దృష్టి పడడంతో నిజామాబాదుకు తరలిస్తున్నట్లు అధికారి ఇచ్చిన వివరణ నిజమేనా..కాదా.. అనేదానిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేపడితే కానీ తనికి అధికారుల నిఘ ఏ విధంగా కొనసాగుతుందనేది తెలుస్తుందని మండల ప్రజలు అంటున్నారు.


ఓ పత్తిమిల్లులో ఉంచిన పట్టుకున్న సరుకుల లారీ

నవతెలంగాణ
నిజామాబాద్
2
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు జాజాల సురేందర్ కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్రావు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ గుప్తా తదితరులు ఉన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అన్నదానం చేస్తా

- ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వచ్చే శనివారం ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి అన్నదానంకు అయ్యే ఖర్చును భరించడానికి ముందుకు వచ్చినట్లు నల్లవెల్లి దుర్గామాత దేవి భక్తులు తెలిపారు. మంగళవారం నల్లవెల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గా దేవి భక్తులు అన్నదాన విషయమై ఇమ్మడి గోపి దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే కాదనకుండా అన్నదానంకు అయ్యే ఖర్చును భరిస్తానని హామీ ఇచ్చారు.


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సహాయం చేయడంలోనే తృప్తి

- రూ.25 వేలు ఆర్థికసాయం అందజేసిన ఇమ్మడి గోపి


చెక్కును అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయాన్ని సోమవారం రాత్రి ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి అందజేశారు. ఇందల్ వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన కుపిర్యాల అనిల్ కుటుంబానికి అందజేశారు. వారి పరామర్శించి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. ఎప్పుడైనా ఏదైనా అవసరం అయినప్పుడు తనను సంప్రదించాలని తన వంతు సహాయ సహకారాలను అందజేస్తూ ఉంటానని ఇమ్మడి గోపి భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం చేయడం పట్ల కుటుంబ సభ్యులు,బంధువులు, ముదిరాజ్ కుల సంఘాల నాయకులు ఇమ్మడి గోపి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను పరీక్షించి నిర్ధారించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌బాబు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జాతీయ కుష్టు రోగుల నిర్ధారణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు పాల్గొని మాట్లాడుతూ.. జాతీయ కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆశా కార్యకర్తలు ఏవిధంగా నిర్వహించారనే విషయంపై ప్రతి ఒక్క ఆశను అడిగి తెలుసుకున్నారు. కుష్టి వ్యాధి అనగా ఏమిటి? కుష్టు వ్యాధి లక్షణాలు ఏమిటి?అని ప్రతి ఆశాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాగిరంగు మచ్చలు కలిగి ఉండి స్పర్శ లేకుండా ఉండి ఆ మచ్చపై చెమట రాకుండా వెంట్రుకలు మొలవ కుండా ఉన్న మచ్చను కుష్టి వ్యాధి మచ్చగా నిర్ధారించాలని, అలాంటి అనుమానాస్పద కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, వైద్యాధికారితో పరీక్షించి నిర్ధారించాలని తెలిపారు. మళ్లీ జాతీయ కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ సర్వేను చేయాలని ఆదేశించారు. వీరి వెంట డిపిఎంవో వెంకటేశ్వర చారి, ఏపీఎంఒ కె. శ్రీనివాస్ రెడ్డి, బి.జోసెఫ్, చందర్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఎంఎల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

బీఎల్‌పీ నాయకులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- బిఎల్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్

నవ తెలంగాణ-కంఠేశ్వర్

బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్పి) నాయకులు ఆంజనేయులు సాయి కృష్ణ పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బిఎల్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత సంవత్సరం నుండి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని కోరుతూ బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్పి, బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బిఎల్‌టియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిన బిఎల్ పి రాష్ట్ర కమిటి సభ్యులు ముద్రకోల ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణలపైకామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలను మభ్యపెట్టి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి వస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

బెల్టు షాపులపై చర్య తీసుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రగతిశీల రైతు సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అనేక బెల్ట్ షాపులు నడుస్తుయని, ఒక్కో గ్రామంలో రెండు మూడు షాపులు నడుస్తున్నాయని తెలిపారు. బెల్ట్ షాపులలో తాగుతూ రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని అన్నారు. బోధన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు ఇంత జరుగుతున్నా తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బెల్ట్ షాప్ లను తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, శ్రీపతి మల్లేష్, నారాయణ, సుదర్శన్ హనుమాన్లు ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కాశ రవి, మోహన్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

మండల సాధారణ సర్వసభ్య సమావేశం పస్క నర్సయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు . సాదారణ సర్వ సభ్య సమావేశానికి సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా

నవతెలంగాణ - ముప్కాల్

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. 019-బాల్కొండ ఏసీ ముప్కాల్ పోలింగ్ స్టేషన్‌తో పాటు పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. వారికి ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేల ప్రణాళికలు రూపొందించుకొని ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటరులకు పోలింగ్ బూత్‌లలో తగు సౌకర్యాలు ఉండే విధంగా చుడాలని తహసీల్దార్, ఎంపీడీవోలకు ఆదేశాలు జారి చేశారు. ఆమె వెంట తహశీల్దార్ వనజ రాణీ, ఎంపీడీవో దామోదర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మంత్రి వేములకు కేటీఆర్ పరామర్శ

- మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ పరామర్శించారు. ఇటీవల మంత్రి ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వేల్పూర్‌లోని మంత్రి ప్రశాంత్ రెడ్డి నివాసానికి విచ్చేసిన కేటీఆర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్ర పటానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. కేటీఆర్ వెంట ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, తదితరులు ఉన్నారు.


మంజులమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కేటీఆర్

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిఇంటా పండుగ

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్
- మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సకల జనులు సంబురంగా ఉన్నారని, మ్యానిఫెస్టోతో ప్రతి ఇంటా పండుగ నెలకొందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను చూసి గ్రామాల్లో ప్రజలు మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అంటూ జేజేలు పలుకుతున్నారన్నారు. కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా తెలంగాణ ప్రజలందరికి అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించింది ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ అప్పుడెట్లా ఉండేదో.. ఇప్పుడెట్ల ఉందో ప్రజలు ఆలోచించాన్నారు. తొమ్మిదిన్నరేండ్ల క్రితం తెలంగాణలో కరువులు, వలసలు, సాగునీరు లేదు, తాగునీరు లేదు, తీవ్రమైన కరెంటు కోతలు ఎన్నెన్నో సమస్యలు ఉండేవన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపించిన బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేసి, ప్రజలందరి సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. బాల్కొండ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చరిత్రలోనే నిలిచిపోయే విధంగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గడప గడపకు వెళ్లి ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకువెళ్లాలన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. మేనిఫెస్టోలో ఆసరా పెన్షన్లు, రైతుబంధు డబ్బుల పెంపుతో పాటు మహిళల కోసం ప్రత్యేక స్కీమ్‌లు ప్రకటించారాని అన్నారు. అర్హులైన మహిళలకు నెలనెలా జీవన భృతి అందిస్తామని, పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తామని హామీ ఇచ్చారని, తెల్లకార్డు కలిగి ఉన్న ప్రతి పేదఇంటికి రైతుబీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా రూ.5లక్షల జీవిత బీమా, ఆసరా పెన్షన్లను ఐదేండ్లలో రూ.5వేలకు పెరుగుతుందన్న విషయాన్ని వివరించాలన్నారు. రైతు బంధు కింద ఇస్తున్న పంట పెట్టుబడి సాయం ఎకరానికి ఏటా రూ.10వేలను బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఐదేండ్లలో క్రమంగా పెంచుతూ గరిష్టంగా ఎకరానికి ఏటా రూ.15వేలు అందించే హామీని కూడా రైతుల్లోకి తీసుకుపోవాలన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోటపాటి నరసింహానాయుడు, సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ సభ్యులు మైలారం సుధాకర్, పిప్పెర అనిల్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు అజ్మతు హుస్సేన్, నాయకులు అవారి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కలీం కల్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి 44 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.

నుడా చైర్మెన్‌కు సన్మానం


చైర్మెన్‌ను సన్మానించిన సంఘం నాయకులు

నవతెలంగాణ-మోపాల్

బోర్గం గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డిని మంగళవారం ఆయన స్వగృహంలో సన్మానించారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ మాట్లాడుతూ సంఘానికి కావాల్సిన ఎటువంటి అభివృద్ధి పనులకైనా తన సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు జగదేవ చారి, రాజేశ్వర్, సురేష్, గోపి, గంగాధర్, శాస్త్రీ, ఆంజనేయులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డికే మా పూర్తి మద్దతు


మంత్రి ప్రశాంత్ మద్దతు తెలుపుతున్న సంఘం నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికే మా పూర్తి మద్దతు అని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ యాదవ సంఘం, రజక సంఘం, మున్నూరు కాపు సంఘం వారు తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి ప్రశాంత్ రెడ్డి తమ గ్రామానికి, తమ కుల సంఘాలకు ఉపయోగపడే వివిధ అభివృద్ధి పనులను చేసినందుకు గాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు నెరేళ్ళ లింగారెడ్డి, బాల్కొండ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు గడ్డం లింగారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు క్యాతం సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ జీవితం సమాజానికి అంకితం

- రైతుసంఘం నాయకులు
- ఘనంగా నివాళ్లు

నవతెలంగాణ-ఆర్మూర్

సమాజానికి స్వామినాథన్ జీవితం అంకితం చేశారని రైతుసంఘం నాయకులు అన్నారు. రైతుసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గల రైతు సంఘం కార్యాలయంలో మంగళవారం స్వామి నాథన్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి, ఆహార భద్రతకు ప్రొఫెసర్ స్వామినాథన్ చేసిన విశిష్ట సేవలను అందించారన్నారు. ఎం.ఎస్.స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్)లో 2005లో చేసిన చక్కటి ప్రసంగంలో పరిశోధనా పరిణామంతోపాటు అందరికీ ఆహారం, అందరికీ పోషకాహార భద్రతా విధానంపై ఒక స్పష్టమైన దృష్టికోణాన్ని వెల్లడించారు. 1960ల హరిత విప్లవం ఆశాజనకమైన సందేశాన్ని అందించిందని ఆయన అన్నారు.1960వ దశాబ్దం మధ్య కాలం నుండి చివరి వరకు శాస్త్ర విజ్ఞానానికి, వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తిస్తూ...భారత దేశంలో శాస్త్ర విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ విధానాలకు మధ్య ఉండే సమన్వయానికి హరిత విప్లవం ఒక ఉదాహరణ అని స్వామినాథన్ పేర్కొన్నారని తెలిపారు.

'హరిత విప్లవం నుండి సతత హరిత విప్లవ మార్పుకు అవసరమైన నమూనా సూత్రాన్ని సాధించడంలోని మన సామర్థ్యం, భూతాపం (గ్లోబల్ వార్మింగ్), సముద్ర మట్టం పెరుగుదల సవాళ్లను ఎదుర్కోవడంలోని మన సామర్థ్యాలు... సేంద్రియ వ్యవసాయం, నూతన జన్యు శాస్త్రాల మధ్య సామరస్యాన్ని ఏర్పరచే మన సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయని స్వామినాథన్ చెప్పారన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) సంబంధించి, స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్' చేసిన ముఖ్యమైన సిఫార్సుల చుట్టూనే 2005 నుండి ఒక బహిరంగ చర్చ నడుస్తోందన్నారు. కనీస మద్దతు ధరపై స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని ఐదు వందలకు పైగా రైతు సంఘాల భాగస్వామ్యంతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన నడిచిన చారిత్రాత్మక రైతు ఉద్యమం డిమాండ్ చేసిందని తెలిపారు. వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పురోగతికి, అంతే సమానంగా విధాన నిర్ణయాలకు స్వామినాథన్ అపారమైన సహాయ సహకారాల్ని అందించారని అన్నారు. ఆయన ముందుండి నడిపించిన హరిత విప్లవం శాస్త్ర విజ్ఞానంలో లోతుగా పాతుకుపోయిం దని తెలిపారు. కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తికి మాత్రమే కాక ఆహార భద్రత, పోషకాహార భద్రతకు కూడా స్వామినాథన్ సహకారం అందించారని అన్నారు. ఓ దశాబ్దం క్రితం జాతీయ ఆహార భద్రతా చట్టం ఆమోదం పొందడంలో ఆయన చేసిన కృషి కీలకమైనదని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్య జిల్లా ఉపాధ్యక్షుడు బుమన్న, సిద్దల నాగరాజు, కుల్దీప్, రవి, రాజన్న, జెన్నపలి నడిపి రాజన్న తదితరులు పాల్గొన్నారు.


స్వామినాథ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన రైతు సంఘం నాయకులు

తహసీల్దార్ ముందు పలువురు బైండోవర్


తహసీల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలో గతఎన్నికల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా పార్టీ జెండాలు పెట్టుకొని ర్యాలీ నిర్వహించిన వాహనదారులకు ముందస్తుగా పోలీసులు హెచ్చరించి మంగళవారం ఎమ్మార్వో ఎదుట బైండ్ ఓవర్ చేశారు. గతంలో మునిపల్లిలో నడిమి తండా చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయించగా తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎంఎ కలీం మాట్లాడుతూ ఆరు నెలల వరకు ఎన్నికల నిబంధనలు ఉల్లంగిచారదని, మద్యం అమ్మ రాదని తెలిపారు. ఒకవేళ మళ్లీ పట్టుబడితే ఆరు నెలల జైలు శిక్ష రెండు లక్షల వరకు జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

పండుగ సెలవులకు వెళ్తే సమాచారం ఇవ్వండి

- పోలీస్‌శాఖ నిబంధనలు పాటించాలి
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

దసరా పండగ సెలవులకు వెళ్లినవారు తప్పకుండా పోలీస్ శాఖ నియమ నిబంధనలను పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమలేశ్వర్ సింగేనవార్ మంగళవారం తెలిపారు. ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, హర్ ఏక్ మాల్ వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని పలుకరించాలని, శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుందని తెలిపారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదని. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పాలని పేర్కొన్నారు. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు అపరిచితులు వస్తే నమ్మవద్దని తెలిపారు. కాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని, తాళం వేసి ఊరు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని తెలిపారు. చుట్టు పక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు దగ్గర ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



జిల్లా న్యాయమూర్తిని కలిసిన అడిషనల్ పిపీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఖాందేష్ శ్రీనివాస్ ఇటీవల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి బోకే అందచేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఉమెన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్, న్యాయవాది సంగీతా ఖాందేష్ పాల్గొన్నారు.


జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ పిపీ

కార్నర్ మీటింగ్‌కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలో ఈ నెల 20న జరిగే రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్ స్థలాన్ని ఏఐసీసీ కార్యదర్శులు విష్ణు ప్రసాద్, రోహిత్ చౌదరి, పీసీసీఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ మానలా మోహన్ రెడ్డి స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. పెర్కిట్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాలను పరిశీలించారు. అంబేద్కర్ చౌరస్తాను ఫైనల్ చేశారు. వీరి వెంట పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, నాయకులు మీర్ మాజీద్, వెంకట్రాంరెడ్డి, జిమ్మి రవి, ఫాయిమ్, మీసాల రవి, బట్టు శంకర్, బాల కిషన్, భూపేందర్, ప్రసాద్, అనిల్ తదితరులు ఉన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఐసీసీ కార్యదర్శులు

మేనిఫెస్టోలో దివ్యాంగుల సమస్యలపై హామీ నివ్వాలి

- వారికే తమ మద్దతు అని తీర్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాజకీయ పార్టీలు తమ తమ మేనిఫెస్టోలో దివ్యాంగుల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండల కేంద్రంలో మండల దివ్యాంగుల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమ శాఖను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అది పనికిమాలిన శాఖ అని చెప్పి కేసీఆర్ ఆ శాఖను శిశు సంక్షేమ శాఖలో విలీనం చేయటం దురదష్ట కారమన్నారు. దివ్యాంగులకు ఒక పెన్షన్ తప్ప మిగతా స్కీంలలో అన్యాయం జరుగుతోందని వివరించారు. దివ్యాంగులకు సంక్షేమ శాఖ లేదని, ఒక వేదిక అంటు లేదని పేర్కొన్నారు. ఇదే కాకుండా ఇప్పటికీ రాయితీ రుణాలు అందిన దాఖలాలు లేవన్నారు. కుటుంబాన్ని పోషించుకుందామంటే ఉపాధి అవకాశాలు లేవని, దళిత బంధు లాగా వికలాంగుల బంధు ఇవ్వాలని, సంక్షేమ శాఖను తిరిగి ఏర్పాటు చేసి దానికి తగిన బడ్జెట్ ను కేటాయించాలని అన్నారు. వికలాంగులకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని చెప్పే పార్టీకి దివ్యాంగులన పూర్తి మద్దతు ఉంటుందనే తీర్మానించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాల్లో, ఉద్యోగాల్లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వైకల్య శాతాన్ని బట్టి వివిధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం ఉన్నవారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, వైకల్యం కలిగి ఉన్న వారిని వివాహం చేసుకుంటే వారికి కళ్యాణ లక్ష్మి మాదిరిగా 5 లక్షల రూపాయల పరిహారం కూడా ఇవ్వాలని అన్నారు. సంక్షేమ పథకాలు దివ్యాంగులకు అండగా ఉండే విధంగా మేనిఫెస్టోలో పెట్టిన వారికే మద్దతు ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కుంట మహిపాల్, అంకం గంగాధర్, నవీన్ కుమార్, నల్లవెల్లి మహిపాల్ మహిళా ప్రతినిధులు అబ్బావ్వ, కుంట జమున, కుమ్మరి జమున, లలిత, సత్యవ్వ, మండలంలోని దివ్యాంగులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 12న జావిద్ భాయ్ మినీ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో అండర్ - 19 సెలక్షన్స్‌లో పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురు కుల కళాశాలకు చెందిన విద్యార్థి డి. వరుణ్ చక్కటి ప్ర తిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని. ప్రిన్సిపాల్ ఏ. దుర్గాండ్డి మంగళ వారం తెలిపారు. ఈనెల 15 నుంచి 19 వరకు జరిగే రాష్ట్రస్థా యి పోటీల్లో సదాశివపేట జిల్లా సంగారెడ్డిలో పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని వైస్ ప్రి న్సిపల్ సంధ్యారాణి, శ్రీధర్, సురేష్, జెఎల్ స్టాఫ్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, అర్జున్, కళాశాల పాఠశాల బృందం అభినందించారు.

తాగునీరు వస్తలేదని ఖాళీ బిందెలతో రాస్తారోకో


ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న తాండా వాసులు

నవతెలంగాణ-ఎల్లారెడి

కొన్ని రోజులుగా తాగునీరు అరకొరగా వస్తుందని మంగళవారం మండలంలోని అన్నాసాగర్ తండా వాసులు ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి అన్నా సాగర్ తండాలో నీటి సరఫరా సమయానికి లేకపోవడంతో పక్కనే ఉన్న వ్యవసాయ బోర్ బావుల వద్ద నుండి తీసుకొచ్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ తండా వద్ద కు వెళ్లి యదావిదిగా నీటిని సరఫరా అయ్యే విధంగా చూస్తా హామీనివ్వడంతో ధర్నా విరమించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నవ తెలంగాణ-బాల్కొండ

ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్-19 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగే పోటీలలో ఆదర్శ పాఠశాల బాల్కొండ విద్యార్థులు సాయి శ్రీ, మధుప్రియ, ప్రణయ్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ముత్తన్న మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎన్నారైల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నారైల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బీసీ సంక్షేమ గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు పాలకూరి స్వప్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం కలిసినట్టు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ అధ్యక్షులు బట్టు స్వామి మంగళవారం తెలిపారు . ఎన్ఆర్ఐల సమస్యల గురించి చర్చించారని అన్నారు. ఎన్ఆర్ఐ పాలసీ వస్తే వాళ్ళ కుటుంబాలకు ధీమా ఉంటుందని మంత్రితో మాట్లాడారని తెలిన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు రికార్డులను పరిశీలించారు. రాబోయే ఎలక్షన్లలో తీసుకోవలసిన చర్యల పై పలు సూచనలు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ గణేష్ తెలిపారు.



అధికారులు రాని సమావేశాలెందుకు?

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ



నవతెలంగాణ-మోపాల్

అధికారులు వచ్చినప్పుడే ప్రజా సమస్యలు నాయకులు ఎవరికి చెబుతారని, అధికారులే రానప్పుడు సమావేశం ఎందుకని ఎంపీపీ లతా కన్నిరాం అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ లతా కన్నిరామ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం వాడి వేడిగా జరిగింది. రైతాంగం, స్థానిక సమస్యల పైన కూడా చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతా కన్నిరాం మాట్లాడుతూ ప్రతి సమావేశానికి అధికారులందరూ హాజరవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో లింగం నాయక్ ఏవో రవీందర్రావు, ఎలక్ట్రికల్ ఏఈ బాబా శ్రీనివాస్, తదితర గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ పాల్గొన్నారు.

హరిజన సంఘ సభ్యులకు డప్పుల పంపిణీ


డప్పులను పంపిణీ చేసిన దృశ్యం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్ సర్పంచ్ కట్కం పద్మాసాగర్ తాత అయిన కట్కం గంగారాం జ్ఞాపకార్థం హరిజన సంఘ సభ్యులకు మంగళవారం డప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలుక భగీరథ కిషన్, బీఆర్ఎస్ నాయకులు కూతురు సాయన్న, బాంపెల్లి గంగాధర్, మూడ్ గంగారాం, యోగి, ప్రవీణ్ యాదవ్, గంగాధర్ యాదవ్, ఇమామ్, హరిజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారులకు ఎన్నికల కోడ్ వర్తించదా?

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆర్టీసీ అధికారులకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్సులో గమ్యం యాప్ తొలగించలేదు. ఇందులో మాజీ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఫోటోతో కనిపిస్తుంది. అధికారులు తొలగించే ప్రయత్నం చేశారు. కానీ రాజకీయ నాయకుల ఫోటో అలాగే ఉండిపోయింది. నిజామాబాద్ నుండి బోధన్ వెళ్లే నాన్ స్టాప్ సూపర్ లగ్జరీ బస్సు లో కనిపిస్తుంది.



నేడు ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మద్నూర్

ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో గల ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రమైన మండలంలోని సలాబత్పూర్ ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 18న బుధవారం ఉంటుందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ ఆలయ గుమస్తా వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఆలయ పాలకమండలి సభ్యులు భక్తులు, పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆలయ అధికారులు కోరారు


ఆంజనేయ స్వామి ఆలయం

అంగన్వాడి సెంటర్లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ పద్మ హాజరై మాట్లాడుతూ ప్రకృతిలో లభించే రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకబతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ. బతుకమ్మ ఉయ్యాలో అంటూ చప్పట్లు వేస్తూ అంగన్వాడీ టీచర్లు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శశిరేఖ, వాణి, మంజుల, బాలనర్సవ్వ, బుజ్జి, హెల్పర్లు సౌజన్య లక్ష్మీ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

నవతెలంగాణ- రామారెడ్డి

ప్రభుత్వ అనుమతి లేని, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు మంగళశారం దాడి చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన దువ్వాశ ప్రవీణ్ వద్ద రూ 7800 విలువగల 6 లీటర్లు, రూ. 5700 విలువగల 15 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

సునీల్ రెడ్డిని పరామర్శించిన అబ్బగోని అశోక్


సునిల్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎస్పీ నాయకులు అశోక్

నవతెలంగాణ - మెండోర

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డి కుమార్తె సమన్వి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో తెలంగాణ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బీఎస్పీ నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ ఆయన నివాస గహంలో మంగళవారం పరామర్శించారు. ఆయనను ఒదార్చి సంతాపాన్ని తెలియజేశారు. ఆయనతో పాటు నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి సూర్యునిదా భాస్కర్ , వివేక్ బాబు, సతీష్ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎక్కించారు.. దించారు..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని బస్టాండ్ సముదాయ ప్రాంతంలో గల వ్యాపార సముదాల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను మంగళవారం నిజామాబాద్ ట్రాఫిక్ సిబ్బంది ఇతర వాహనదారులకు ఇబ్బంది అవుతుందని పోలీస్ ట్రక్కులో ఎక్కించుకున్నారు. ఇలా ఇష్టం వచ్చినట్టు వ్యాపార సముదాల ముందు వాహనాలను పార్కింగ్ చేయొద్దు అంటూ ట్రాఫిక్ పోలీసులు ఫైన్ విధించి వాహనాలను దింపేసి వెళ్లిపోయారు. ట్రాఫిక్ సిబ్బంది ఇలా వ్యవహరించడంతో వాహనాదారులు వ్యాపార సముదాల భవనాలకు పార్కింగ్ స్థలాలు లేకున్నా ప్రభుత్వ అధికారులే అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సరైనదని ప్రశ్నిస్తున్నారు. పార్కింగ్ చేసిన వాహనాలను ట్రాఫిక్ సిబ్బంది తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ట్రాఫిక్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రతి వ్యాపార సముదాయం ముందు అనువైన పార్కింగ్ స్థలం ఉంటేనే భవనాలకు అనుమతి ఇవ్వాలని వాహనదారులు కోరుతున్నారు.


వాహనాలను ఎక్కిస్తున్న ట్రాఫిక్ పోలీసులు


దింపేసిన ట్రాఫిక్ పోలీసులు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ ఇళ్లను బీజేపీ నాయకుడు పైడి రాకేష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇల్లు ఇస్తాం అని చెప్పి తొమ్మిది ఏళ్ల అవుతున్న ఆర్మూర్‌లో ఒక్క ఇల్లు ఇవ్వని చేతగాని ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఆర్మూర్ తొలి పర్యటన చేసిన కెసిఆర్ అప్పటి నుంచి ఇప్పటి వరకు పిల్లర్ల దశలో ఉందని తెలిపారు. ఎమ్మెల్యే అనుచరులు ఇల్లు ఇప్పిస్తాం అని డబ్బులు వసూలు చేస్తున్నారని, గృహలక్ష్మి అంటూ కొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే పేదలకు విద్య, వైద్య, ఇల్లు ఇవ్వడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కార్యక్రమంలో రాజేందర్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న రాకేష్ రెడ్డి

వేములను పరామర్శించిన మండలి డిప్యూటీ చైర్మన్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, బీఆంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల శ్రావణ్ కుమార్ రెడ్డి, తక్కళ్ళపల్లి రవీందర్ రావు, రాజేశ్వరరావు తదితరులు పరామర్శించారు. ఇటీవల మంత్రి ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం వేల్పూర్ లోని నివాసంలో మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మంజులమ్మ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. మంత్రి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.


నివాళ్లు అర్పిస్తున్న డిప్యూటీ చైర్మన్, మంత్రి

ఓట్లడగడం పేటెంట్ హక్కు

నవతెలంగాణ-ఆర్మూర్

తాను నియోజకవర్గ ప్రజలు మెచ్చిన నేతనని, వారిని ఓట్లడగడం తన పేటెంట్ హక్కు అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నమస్తే నవనాథ పురం కార్యక మంలో భాగంగా మంగళవారం ఆలూరు గ్రామంలో "ప్రజాశీర్వాద యాత్ర" నిర్వహించారు. ఆయన గ్రామమంతా కలియ తిరుగుతూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతలతో కలిసి గ్రామంలోకి అడుగు పెట్టిన జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు మండవ బలగం



- ఆయన చేరికతో గెలుపుపై ధీమా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో మండవ వెంకటేశ్వర్‌ఆవు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లాల్లో ఆపార్టీకి మండవ బలం, బలగంతో గెలుపుపై ఆపార్టీ నాయకులు మరింత ధీమావ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం గురించి ఇతర అంశాల గురించి ఎన్నడు మాట్లాడకుండా ఇప్పుడు మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయన చేరిక కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరేలా ఉందని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా 9 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూనే క్రియాశీలకంగా పాల్గొనకుండా ఏమాత్రం మాట మెదపకుండా ఏ పార్టీ నాయకులకు ఎటువంటి మాట ఇవ్వకుండా, ఆయనకున్న అనుచరగణంతో జరిగే వ్యక్తిగత కార్యక్రమాలకు హాజరవుతూ గమ్మున ఉండిపోయారు. ఇప్పుడు ఉన్న 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కసారిగా పార్టీ మారడంతో జిల్లాలో జిల్లాలో సెటిలర్లు చాలా ఎక్కువ మొత్తంలో ఉండడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజల్లో ఒక్కసారిగా బలం పుంజుకుంది. ఆ బలంతో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఓటింగ్ శాతం మరింత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉంటాయని నాయకులు అంటున్నారు. నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గం, బోధన్, ఆర్మూర్ నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో సెటిలర్లు ఉండడంతో బోధన్, బాన్సువాడ నియోజకవర్గంలో గెలిచే అవకాశాలు మరింత పెరిగాయని, దీంతోపాటు ఎన్నో ఏళ్లుగా నిజామాబాద్ రూరల్‌లో ఎమ్మెల్యే పదవులు చేపట్టారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. 1983లో టిడిపిలో రాజకీయ జీవితం ప్రారంభించారు. అప్పటినుండి జిల్లాలోని అనుచరులు, గతంలోని టిడిపి నాయకులు ఆయనకు సహకారంగా ఉండేలా తోడ్పడుతుందని అనుకుంటున్నారు. దాంతో కాంగ్రెస్ గ్రాఫ్ జిల్లా వ్యాప్తంగా మరింత పెరిగి అవకాశాలు ఉన్నాయని నాయకులు అంటున్నారు. ఇక్కడే కాకుండా కామారెడ్డి నియోజకవర్గంలో గతంలో టిడిపి బలం ఎక్కువగా ఉండేది. బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మేధావులు చెబుతున్నారు. ఈ విధంగా జరిగితే కాంగ్రెస్‌కు మరింత బలం పెరిగి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గెలిచే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అంటున్నారు. మండవ 2013 వరకు పలుమార్లు ఎమ్మెల్యే మంత్రి పదవుల్లో ఉన్నారు. నాయకుడు అంటే ఈ విధంగా ఉండాలంటూ టిడిపి కార్యకర్తలు నేటికీ అంటూ ఉంటారు. 2019 ఎంపీ ఎన్నికల్లో ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయానా మండవ వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆయనని టిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు, అప్పటినుండి ఇప్పటివరకు ఏ రోజు బీఆర్ఎస్‌లో ఎటువంటి సభలు సమావేశాల్లో పాల్గొన కుండానే ఉండిపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకున్నారు. ఇప్పటికే ఆయన అనుచరులైన అరికెల నర్సారెడ్డి గత మూడు, నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ విధంగా ఆయన పావులు కలుపుతున్నారనేది సమాచారం చేరినప్పటికీ ఇప్పుడు పార్టీలో చేరడంతోనే నిజమని తేలిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆయన అనుచరులు ఆయనకున్న బలంతో ఆయన నమ్ముకున్న కార్యకర్తలు కాంగ్రెస్‌కు బలంగా మారుతుందని అంటున్నారు.